ఆర్.ఎన్.ఆర్
పిక్చర్స్ వారి
విజయనగర
వీరపుత్రుని
కథ
Arts & Coy
ఈస్టిండియా
రిలీజ్
నిర్మాత
దర్శకుడు
ఆర్. నాగేంద్ర రావు
RNR

... తారాగణం ...

★

ఆర్. నాగేంద్రరావు — ఆర్. ఎన్. సుదర్శన్
కళ్యాణ కుమార్ — గణపతిభట్
ఉదయకుమార్ — నరసింహరాజు
హనుమంతరావు — శ్యామసుందర్
బాలకృష్ణ — ఉదయశంకర్
ఎమ్. జి. మరిరావ్ — జి. ఎమ్. నంజప్ప
శంకరనారాయణ — శివాజిరావ్

బి. సరోజాదేవి * సంధ్య
రమాదేవి * లక్ష్మీదేవి
మొదలగువారు

★

.... నటనం ...

శకుంతల, శశి, మాలాకళా, లీలా, జనార్ధన్
మొదలగువారు

★

.... నేపథ్య గాయకులు ...

పి. బి. శ్రీనివాస్, పిఠాపురం నాగేశ్వరరావు
ఎల్. ఆర్. ఈశ్వరి, జానకి, జమునారాణి మొదలగువారు

*

సంగీతం: విశ్వనాధం & రామమూర్తి

నిర్వహణ: జి. కె. వెంకటేశ్

కథా సంగ్రహము

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

రంగరాయలు సోదరి హేమ అన్నను వెతుకుతూ బయల్దేరి గురవరాయలు చేతిలో చిక్కుతుంది.

ఆమెను విక్రముడు రక్షిస్తాడు.

ఇద్దరూ తొలి చూపుల్లోనే ఒకరి నొకరు - ప్రేమించుకుంటారు. రాజులు సంతకాలుచేసిన పత్రాలను రంగరాయలు హేమకిచ్చి వాటిని రాయలవారికి చూపి. తాను నిర్దోషివని నిరూపించమంటాడు.

హేమ ఆ పత్రాలను తీసుకు వెళుతూ, దారిలో విక్రముణ్ని కలుసుకోవడంలో వాటిని పోగొట్టుకుంటుంది.

అది గురవరాయలే తప్ప ఇంకెవ్వరూ తీసివుండరని చెప్పి, విక్రముడు పత్రాలను తీసుకురావడానికి వెళ్ళి, గురవరాయలచేత బంధించబడతాడు.

ఇది తెలుసుకున్న హేమ పత్రాలను తానే తెస్తానంటూ గురవరాయల దగ్గరకు వస్తుంది.

కామోద్రేకంలో గురవరాయలు తనను పెళ్లాడమని హేమను నిర్బంధిస్తాడు. లేకుంటే సూర్యోదయంలోగా విక్రముని ఉరి తీయిస్తానని అంటాడు. విక్రముని ఉరిశిక్ష మాట విన్న రంగరాయలు, అతణ్ని రక్షించడానికి మారువేషంతో బయల్దేరుతాడు. ఆయితే.

ఉరి కంభానికి గురవుతూన్న విక్రముడు ఏమౌతాడు.

గురవరాయని పంజరంలో పడ్డ హేమ గతి యేమిటి.

గురవరాయని కపటనాటకం బైట పడుతుందా?

బాబా ప్రతిజ్ఞ నెరవేరుతుందా?

రాయలవారికి, వాస్తవం తెలుస్తుందా?

మొదలైన విషయాలు, వెండి తెరమీద చూసి ఆనందించండి.

—:o:—

★ పాటలు ★

—:o:—

రచన : శ్రీ శ్రీ　　　　పాడినవారు : పి. బి. శ్రీనివాస్

పాట నెం. 1

పత్తిపూవులవోలె - పాలసంద్రమువోలె

ఆకసమునిండె మేఘాలు।

ఇరు దెసల కనునంత - గిరుల వరుసలచెంత

చిందినవి వనము లందాలు।

అపార కీర్తినిండి మెరయు భవ్యదేశము

మహాంధ్ర విభవ నృత్య శిల్పకళల ప్రాణము　　॥అపార కీర్తియే

మాత తుంగభద్ర। మమ్ముబ్రోచెడు తల్లి।

మానవుల పాపముల తొలచు కల్పవల్లి　　॥అపారకీర్తియే

దేవ విరూపాక్ష। నీవే మారక్ష।

జీవకళా శ్రీవినుతా ధర్మ సుదీక్ష　　॥అపార

చెవులపిల్లి సింహమును గెలిచినచోట

నిలిపితివీ విజయనగరి విద్యారణ్యా।

హక్క బుక్కరాయ భవ్య హృదయకాంతి।

దిక్కుదిక్కులందు వెలసి మెరసెడు శాంతి।　　॥అపార కీర్తియే

పాట నెం. 2

రచన : శ్రీ శ్రీ

మధుర మోహన వీణా వాదన।

మృదుల కళా మిళిత జగాలను।

సంతోష రస సాధన।　　॥మధుర

మానినియే కరకంకణ శోభిత భూషణ।
రాగిణితో కలిసినచో నాట్య పరిషేచన।
రాగ, భావ, తాళగతి రచనలచే।
చిందు, ఎందెందు చిదానందరసమే। ॥మధుర॥

మురళి సరళియో అందముల గనియో।
మాధుర్య నవరస వాహినియో।
తధితోం మృదంగాల్।
జలద తరంగాల్ - ఖివియె సారంగాల్।
కూడి, ఆడి చెరలాడి పాడునిదె।
ఝుంకార తానము।
ఓంకార నాదము।
శృంగార గీతము। మధు॥

పాట నెం. 3

రచన : శ్రీ శ్రీ పాడినది: జానకి

మధు వనియే హృదయమను।
చపలతచే నిలిచి।
మాధవ మధు సూదన నీ
మొగమును చూచితిని - నగు
మొగమును చూచితిని ॥మధు

మానినియే మది తలచి
విరహ తప్త నేడు।
వేణువయి - లాలనగ।
సుధల గీతిపాడు। మధు వనియే॥

నవ యువతిని జతగూడి।
జలక్రీడలనే ఆడి।

కొండాడునట! పాడునట! ఆనందగీతి!
హోయి - హోయన్న - హోయన్న - హోయన్న
జడపట్టిలాగి - చెరగె చించి
చల్లగ మెల్లగ పోదు విదేలో
మోడియె నీమాట! ఆహా!
మోడియె నీమాట ॥మధు॥

పాట నెం. 4

రచన : శ్రీ శ్రీ పాడినవారు: పి. బి. శ్రీనివాస్
యల్. ఆర్. ఈశ్వరి

హేమ : దారిని కాచితివేల ఓ దానయ్యా
సీటికి పోయెద విడుదారి ధర్మయ్యా
ఓ...........................

విక్రమ: మావయపిల్లా - మనసిచ్చి యిల్లా
పోయినదానా - రత్నమ ఓ కన్నె
ఆదెస బావికి పోయే ఓ మల్లికా
ఈదెస ఊరేగి పోనేల చల్లగా ఓ!
ఓ...........................

హేమ: మట్టిని బంగరుపట్టిన ధీరా
పుట్టిన దేశము కాచెడు శూరా
అట్టిటు చూతువిదేలా ఓదానయ్యా
దిష్టియె తగిలేను విడుదారి ధర్మయ్యా
ఓ...........................

విక్రమ: మొగలిపూవులు జడలో ముడిచి
వీడియం సేవించి మెల్లగ వడిచి
పాటల పదముల పాడే ఓ మల్లిక
నీటుగ చూడవె ఒకసారి చల్లగా। ॥ఆడెన బావికి॥

పాట నెం. ౬

రచన: శ్రీ శ్రీ

హేమ: తన్మయ మందెకదా - చిన్మయరూప సుధా
బంగారు బాటలలో నవజీవనా
రంగారు తరుణి కిదే సుఖచేతనా।

విక్రమ: కల్పన మందినదా - శిల్పితమూర్తి నిను
బంగారు కలలయందే కనజాలెనే
రంగారు ప్రణయకథ కొనసాగెనే
ఆ..............ఓ..................

హేమ: హరిణి కాంచగనే పరుగిడి వచ్చె నోమో
మన యింద్రజాలికుడు వేడుక మీర।
మారన వసుమశర ఓ మేరు సుధీరా।
ఆ....................ఓ....................

విక్రమ: చంచల నయన చెలీ! - సన్నిధులే కోరి।
మించువలె త్రుళ్ళి నిన్నే చేరగవచ్చె!
బంగారు బొమ్మ నిన్నే కాంచగ తలచి। ॥బంగారు కలల॥

పాట నెం. 6

రచన : శ్రీ శ్రీ   పాడినవారు: పి. నాగేశ్వరరావు
ఎల్. ఆర్. ఈశ్వరి

ఆడ : మాయలమల్లి - మందులజిల్లీ
పిలిచేపిల్లా - పలికేదెల్లా
కాదోయి కల్లా - ఛళాఛళ్ నేనే జాణ
అయినాగానీ నీకి ;
ఆడదాని మోజే చాలయ్యో ;

మగ : బంగరు బొమ్మా - నాదెసరమ్మా
అందా లొలికినదీ - గజనిమ్మ
అహో జాలమ్మా! ఛళా ఛళ్
నేనే జాణా! అడ్డే లేదు కాన!
హోయి - హోయి - హోయి - నా రాణి!

ఆడ : కోరమీసం దువ్వి - కులుకు మాటలాడి!
పోదువె ఏదో నీ దారి!

మగ : నా చిన్ని రాణి యంటే!
నా కెంత హోయి అంటే!
నీ కొరకే నా ప్రాణాల పందెమేస్తా ఛళా ఛళ్!

ఆడ : దారిలో కలసిన నారివి తలంచు
మతిలేక కోరు నిదే పామరు డితండు
ఓ.................................

మగ : ఓటి నోటిని మరవనే ఊరకుండు!
పలు మాటలేల యిది చదివె నాముందు!
ఓ............ఓ............ఓ..........

ఆశలెన్నొ చూపి
పాశములను కోసి
దూషింపనేలె ఓరాణీ!

ఆ డ : రాణి యెంత - రాజులెంత!
దాసి యెంత - దాసులెంత
అంతేమో ఆయెవంత -
చాలించు చాలుచింత! భళా భళ్!

మ గ : రాణికి రాజు - రాజుకి రాణి
సుఖ సంసారపు - రెండు కళ్లూ!
మిగిలిందే పొల్లు భళా భళ్ నేనేజాణా

మగ : నీ సరి వేరే చానా!

ఆ డ : జతకూడే జోడి ఆనందం!

వాట నెం. 7

రచన : శ్రీ శ్రీ

మందార సుందర శృంగార మారుని
మధురస యౌవ్వన చంద్రకళా

కోరస్: బాగు బాగయ్యానే దారి కాయగానే
చేరి యాడే ఆశలాయె ప్రియా నా ప్రియా!
ప్రియా - ప్రియా! ఓ

మిల, మిల, మిల, మిల మెరయు చెలి
తళుకుల, బెళుకుల, కళలు కని
లలనలు వచ్చిరిటు! ఓ..............మందార!

౮

పూవు కాంచగ - చేరు తుమ్మెద !
చేయదు నీవలె తామసమే! లాలల్లో
ఆలసించగానే కాలం మీ్మరగానే
పూవువాడు తనంత నీకు లేదా చింత! ||బాగు బాగు||

రాజ చంద్రమా రాణి రోహిణి !
మానసమే విను వలచు సుమా !
సావధాన వేళ యేల మౌనలీల!
కన్ను కన్నుచేర మన సౌఖ్యమైపోయె! ||బాగు బాగు||

సాంకేతిక నిపుణులు

మాటలు, పాటలు :	శ్రీ శ్రీ
డైలాగ్స్ డైరెక్షన్	యు. సరోజ
స్టూడియో :	ఫిలిం సెంటర్
మూలకథ :	జయగోపాల్
ఛాయాగ్రహణం:	ఆర్. ఎస్. కె. ప్రసాద్ B. Sc., L. C.
ఆపరేటివ్ కెమెరామెన్ :	వి. మనోహర్
శబ్దగ్రహణం :	బి. యమ్. వాల్కే
సహాయకులు:	మూసా
లేబొరేటరీ :	అమ్ కో స్టూడియో (ల్యాబ్ డిపార్ట్‌మెంట్)
ప్రాసెసింగ్ :	బాల్ .జి. సింధే
కళ :	వత్సూంగ్ కర్
స్టిల్స్ :	పి. ప్రభాకర్
మేకప్ :	కె. సోము
దుస్తుల అలంకరణ	అశ్వాన్
ఎడిటింగ్ :	ఎస్. ఎమ్. శాలి
తెలుగు ఎడిటింగ్:	తాతయ్య
ప్రొడక్షన్ ఎక్సిక్యూటివ్:	వి. ఎస్. శేఖర్
సహాయక దర్శకులు:	ఎన్. లక్ష్మీనారాయణ్
తెలుగు పర్యవేక్షణ:	బాల్. జి. యాదవ్
సహాయకులు :	లక్ష్మణ్ - మొహితె

నిర్మాత - దర్శకులు:

ఆర్. నాగేంద్రరావు